నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 04, మే 2024
పేజీలు: 04

## కేంద్రంలో మూడోసారి ప్రధానిగా మోదీ



- లక్ష మెజారిటీతో ఈటెల రాజేందర్ గెలుపు ఖాయం
- బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కాటిపల్లి రవీందర్ రెడ్డి

➤ వివరాలు 02లో..

# అచ్చంపేట ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో మెగా సర్జికల్ క్యాంప్..

## ఈ నెల 5, 6 తేదీల్లో నిర్వహణ..

- సీఎం సహకారంతో రాష్ట్ర చరిత్రలోనే పేదల కోసం ఉచిత సర్జికల్ క్యాంప్
- ఆపరేషన్ల కోసం 1230మంది రిజిస్ట్రేషన్
- సూపరెన్డెంట్ ప్రభు పనితీరుపై పలు ఆరోపణలు?
- ఎమ్మెల్యేగా కొనసాగుతూ మరో పక్క వైద్యుడిగా ఉంటూ ఈ ప్రాంతవాసులు శ్రేయస్సు కోసం ముందడుగు
- ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ వైద్యుడు మహేష్ వెల్లడి



ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి,
(నేటి పోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ జూన్ 3:

అచ్చంపేట నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన అత్యంత పేదరికంలో ఉన్న ప్రజల కోసం ఈనెల 5, 6వ తేదీలలో అచ్చంపేట పట్టణంలోని ప్రభుత్వ ఏరియా దావకానలో మెగా సర్జికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని హాస్పిటల్ వైద్యుడు మహేష్ మంగళవారం నేటి పోకస్ న్యూస్ తో తెలిపాడు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ దాబాఖానాలో ఉచితంగా మెగా సర్జికల్ క్యాంప్ నిర్వహించడంతో నల్లమల్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సర్జికల్ క్యాంపు సందర్భంగా నిర్వహించే ఆపరేషన్లకు నియోజకవర్గము నుండి మంగళవారం సాయంత్రం మిగతా 2లో..




# ఏ క్షణాన ఏమి జరుగునో..?

- మద్దిమడుగు ప్రధాన రహదారి పక్కన ఎండిన వేప చెట్టు
- చెట్టు కింద విద్యుత్ తీగలు
- ప్రాణాలు పోతే తప్ప అధికారులు స్పందించరా?

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి,
(నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ జూన్ 3:

ఈదురు గాలులకు వేప చెట్టు ఎప్పుడు ఇరిగి పడుతుందో అన్న భయంతో కాలనీవాసులు, బాటసారిలు, వాహనదారులు రోజు భయంతో బిక్కుబిక్కుమంటు ముందుకు వెళ్తున్నారు. అమ్రాబాద్ మండలం మన్ననూరు గ్రామం మద్దిమడుగు ఆంజనేయ స్వామి ప్రధాన రహదారిలో అంబేద్కర్ కాలనీ రోడ్డుకు అనుసరించుకుని వేప చెట్టు ఉంది. దాదాపు ఆరు నెలలకు పైబడి ఈ వేపచెట్టు పూర్తిగా ఎండిపోయింది. వేప చెట్టు ఎండిన విషయంపై గ్రామస్తులు పలుమార్లు సంబంధిత లైన్మెన్, ఆర్ అండ్ బి, గ్రామపంచాయతీకి సమాచారం తెలిపిన ఎవరు పట్టించుకోకపోవడంపై అధికారులపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వామ్మో..... ఆ చెట్టు కింద వెళ్లామంటే ఎప్పుడు ఇరిగి పడుతుందో అన్న భయంతో గ్రామ ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ముందుకు వెళ్తున్నారు. ఎండిన వేప చెట్టు కింద విద్యుత్ ఉండడంపై మరింత భయంతున్నారు. ఏ క్షణాన ఏమి జరుగును ఎవరు ఊహించెదరు అని విధంగా ఈ వేప చెట్టు ఉంది. ఏదైనా మిగతా 2లో..



# కేంద్రంలో మూడోసారి ప్రధానిగా మోదీ

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్ జూన్ 3:**

దేశంలో మూడోసారి ముచ్చటగా ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీని ఈ దేశ ప్రజలు కోరుకుంటున్నారని అలాగే తెలంగాణ రాష్ట్రంలో మల్కాజ్గిరి పార్లమెంట్ లో బిజెపి పార్టీ అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపు ఖాయమని ఉప్పల్ బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కాటిపల్లి రవీందర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు మల్కాజ్గిరి పార్లమెంట్ లో ఈటెల రాజేందర్ గెలుపు ఖాయమైందని కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ గుండెల్లో గుబులు పరిగెడుతున్నాయని ఆపదలో ఆదుకునే నాయకుడు ప్రజల మనిషి ఈటెల రాజేందర్ ను మల్కాజ్గిరి ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించి నరేంద్ర మోడీకి గిఫ్టుగా ఇస్తారని ఆయన తెలిపారు మల్కాజ్గిరి అభివృద్ధి కావాలంటే ఈటల రాజేందర్ తోనే సాధ్యమని పార్లమెంటులో ప్రజల పక్షాన నిలబడి కొట్లాడే వ్యక్తి ఈటల రాజేందర్ అలాంటి నాయకున్ని మల్కాజిగిరి ప్రజలు గెలిపిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



# ఏ క్షణాన ఏమి జరుగునో?

(మొదటిపేజీ తరువాయి..)

ప్రాణహాని సంభవిస్తే కానీ సంబంధిత అధికారులు స్పందించరా అని పలువురు ఆరోపిస్తున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు వేప చెట్టును తొలగించాలని కాలనీవాసులు, వాహనదారులు కోరుతు వేడుకుంటున్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఏడుపాయల శ్రీనివాస్ గౌడ్

**(నేటి ఫోకస్ న్యూస్) మెదక్ ప్రతినిధి / జూన్ 3:**

పాపన్నపేట మండలం నాగ్సన్ పల్లి గ్రామానికి చెందిన కర్రే చాకలి మల్లేశం(31) మరణించిన విషయం తెలుసుకొని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏడు పాయల శ్రీనివాస్ గౌడ్ తక్షణమే స్పందించి వారి కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తం చేస్తూ దినకర్మ కోసం తక్షణ సహాయంగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. వారి కుటుంబాన్ని ఎలాంటి కష్టం వచ్చినా ఆదుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా ఏడుపాయల శ్రీనివాస్ గౌడ్,తలారి నర్సింలు, బేగరి యాకోబు, సూర్య సింహ, పైతర దుర్గయ్య, గుండు దుర్గయ్య, మేదరి యాదగిరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అచ్చంపేట ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో మెగా సర్జికల్ క్యాంప్



(మొదటిపేజీ తరువాయి..)

నాటికి 1230 మంది రిజిస్ట్రేషన్లు చేసుకోవడం జరిగిందని వైద్యుడు తెలిపారు. బుధవారం నాటికి మరిన్ని రిజిస్ట్రేషన్లు పెరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఈ సువర్ణ అవకాశాన్ని పేద ప్రజలు ఇబ్బందుల్లో పడుతున్న ప్రతి ఒక్కరు వివిధ రోగాలతో బాధపడుతున్న వారు తక్షణమే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మెగా సర్జికల్ క్యాంపులో రిజిస్ట్రేషన్ చేసుకుని ఉచితంగా ఆపరేషన్లు చేసుకునే సదుపాయం ఉందన్నారు. ఈ అవకాశాన్ని అర్హులున్న ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని కోరారు. అదేవిధంగా ఆపరేషన్లు అయ్యే వారికి పేషెంట్తో పాటు మరొకరికి ఉచితంగా భోజన సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. అవసరం ఉన్న ప్రతి ఒక్కరికి ఆపరేషన్లు చేయడం జరుగుతుందన్నారు. ఇంకెవరికైనా ఇబ్బంది ఉన్నట్లయితే హైదరాబాదు గాంధీ, నీమ్స్ ఆసుపత్రులలో రిఫర్ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ క్యాంపుకు వచ్చే వారు తెల్ల రేషన్ కార్డు, ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకొని రావాలని తెలిపారు. మొదటి రోజు నా గర్భిణీలకు, హెర్నియా, శరీరంలో కంతులు ఉన్నవారికి ఆపరేషన్లు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ ప్రజలు శారీరక సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపర్డెంట్ ప్రభు, వైద్యులు రమేష్ తారా సింగ్ మహేష్ లు పాల్గొన్నారు.

**పేదల పాలిట దేవుడు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ..**

నల్లమల్ల అచ్చంపేట నియోజకవర్గంలో అత్యధికంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వాళ్లు ఉండడం పట్ల ఏదైనా ఆరోగ్యపరమైన సమస్యలు వస్తే ప్రైవేటు దావకానులకు వెళ్లి చూపించుకోలేని స్థితిలో ఎంతోమంది విలువైన ప్రాణాలు పోటుకోవడం చూసిన ఎమ్మెల్యే... అన్ని విధాలుగా వెనుకబడ్డ ప్రజల కోసం ఏదో ఒకటి చేయాలను సంకల్పంతో రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి సహాయ సహకారాలతో అచ్చంపేట పట్టణం ప్రభుత్వ ఏరియా దావకానలో మెగా సర్జికల్ క్యాంపు నిర్వహించడం గర్వించదగ్గ విషయం మని నియోజకవర్గ ప్రజలు అర్షద్వానాలతో ఉన్నారు. పేదల పాలిట దేవుడిగా నిలిచిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు అచ్చంపేట ప్రజానీకం జై జైలు కొడుతున్నారు.

**మెగా సర్జికల్ క్యాంపుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం..**

ఈనెల 5, 6వ తేదీన ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో మెగా సర్జికల్ క్యాంపు నిర్వహించడం పట్ల అందుకు సంబంధించిన వైద్య పరికరాలు, మెడిసిన్సులను అందుబాటులో ఉంచడం జరిగిందని వైద్యులు తెలిపారు. ఆపరేషన్లకు వచ్చే వారికి అన్ని విధాలుగా వసతులు కల్పించడం జరిగిందని తెలిపారు. ఎక్కడ కూడా ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

**ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపర్నెంట్ జాడ ఎక్కడ..**

అచ్చంపేట పట్టణంలో 100 పడకల ఆసుపత్రిని నిర్మించడం జరిగింది. ఈ ప్రాంత ప్రజల ఆరోగ్య సమస్యలపై అన్ని రంగులతో వైద్యులను నియమించి చికిత్సలు అందించాలని ఉద్దేశంతో ఈ ఏరియా ఆసుపత్రికి ప్రత్యేకంగా సూపర్నెంట్ ప్రభువును ఉంచారు. ఎల్లుండి గురువారం జరగబోయే మెగా సర్జికల్ క్యాంపు నిర్వహణలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని క్యాంపుకు వచ్చిన బాధితులు ఆరోపిస్తున్నారు. ఇట్టి విషయంపై సూపర్నెంట్ ప్రభువును మంగళవారం నేటి ఫోకస్ న్యూస్ దినపత్రిక వివరణ కోసం ఫోన్ చేయగా ఎలాంటి సమాధానం ఇవ్వలేదు. ప్రభుత్వ ఆసుపత్రి సూపర్నెంట్ ఇలా నిర్లక్ష్యంగా ఉంటే రోగుల పట్ల మరింత నిర్లక్ష్యంగా ఉంటారో దీనిని బట్టి తెలుస్తుందనీ నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు.

# ఎక్కడ సమస్య ఉన్న జంపన్న దృష్టికి వస్తే తక్షణ పరిష్కారం

- **వివిధ వార్డు బస్తిలలో గత నాలుగు దశాబ్దాల నుండి అనేక సేవలు**
- **సమస్యలు నా దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తా**
- **బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ నేత జంపన ప్రతాప్**

**ఫోకస్ న్యూస్, ప్రతినిధి మీసాల ఎల్లేష్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూన్ 3:**

నియోజకవర్గంలోని ఎక్కడ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకు వస్తే, సంబంధిత అధికారులతో మాట్లాడి తక్షణమే సమస్యలు పరిష్కరిస్తారని, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ నేత జంపన ప్రతాప్ తెలిపారు. సోమవారం నాడు న్యూ బోయిన్ పల్లి, కృష్ణారెడ్డి కాలనీ. జయనగర్, న్యూ సిటీ కాలనిలో విద్యుత్ సరఫరాకు అడ్డంకిగా ఉన్న చెట్ల కొమ్మలు నరికి ఇళ్లముందు వేయడంతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని స్థానికులు జంపన ప్రతాప్ దృష్టికి తీసుకెళ్లారు. అదేవిధంగా కడక్ పురాలో నల్లాల ద్వారా కలుషిత నీరు వస్తోందని సమస్య పరిష్కరించాలని స్థానిక మహిళలు జంపన ప్రతాప్ కు ఫిర్యాదు చేశారు. సమస్యలు ఉన్న ప్రాంతాల్లో పర్యటించి, బోర్డు శానిటేషన్ విభాగం ఉన్నతాదికారుల దృష్టికి తీసుకువెళ్లి సిబ్బంది సహకారంతో ఇళ్ల ముందున్న చెట్ల కొమ్మలను తొలగింపజేశారు. అదేవిధంగా వాటర్ వర్క్స్ సిబ్బంది ద్వారా కలుషిత నీరు సరఫరా కాకుండా చర్యలు తీసుకున్నారు. దింతో ఆయా బస్తీల ప్రజలు జంపన ప్రతాప్ కు దన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ... ప్రజలు బస్తీల్లో కాలనీల్లో సమస్యలు తన దృష్టికి తీసుకరావాలని వాటిని పరిష్కరిస్తానని హామీచ్చారు. కంటోన్మెంట్ బోర్డు ఆయా విభాగాల అధికారులు. విద్యుత్ విభాగం అధికారులు కలిసి సమన్వయంతో పనులు చేయలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీ బస్తి వాసులు నిజాముద్దీన్, నాగేశ్వర్ రావు, బాబు రావు, సిరాజ్, షౌకత్, ఫారూఖ్, తదితరులు పాల్గొన్నారు.







# సైకిల్ వాడకం దారులకు సన్మానం

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 03**

అంతర్జాతీయ సైకిల్ దినోత్సవం పురస్కరించుకొని పట్టణ కేంద్రానికి చెందిన వి ఆర్ ఎం ఎస్ వాలంటరీ సర్వీస్ అధ్యక్షులు దారం కుమారస్వామి సోమవారం కొంత మంది సైకిల్ అభిమానులను కలిసి సైకిల్ వాడకం వల్ల ఎలాంటి ఉపయోగం ఉన్నదని అడిగి తెలుసుకోగా అందు కు వారు ఆరోగ్యంగా ఉన్నామని డబ్బులు ఆదా అవుతున్నా యని చాలా సంవత్సరాలుగా వాడుతున్నందువల్ల ఆరో గ్యంగా ఉన్నామని సంతోషాన్ని వెలిబుచ్చారు. అంతేకా కుండా విద్యార్థులు, కార్మికులు, మున్సిపాలిటీ వివిధ వృత్తుల లో ఉన్నవారు తమ తమ అనుభవాలను తెలియజేశారు. ఈ సందర్భంగా దారం కుమారస్వామి మాట్లాడుతూ డబ్బులు ఖర్చు పెట్టి బైక్ కొని మళ్లీ ఆరోగ్యం కొరకు అని ఇంటీలో ఉదయం సాయంత్రం స్టాండ్ బైస్కిల్ తొక్కే బదులు కనీసం బైక్ ఉన్నవారు కూడా లోకల్ చిన్న చిన్న పనులకు ఈ సైకిల్ కొనుక్కొని వాడాలని వారికి అవగాహన కల్పించారు. అంతేకాకుండా సైకిల్ వాడటం వల్ల స్పెషల్గా వ్యాయామం చేయనవసరం లేకుండా డబ్బు ఆదా అవుతుందని పర్యావరణం బాగుపడుతుందని అనవసరమైన శబ్దాలు, వాతావరణం వేడెక్కడం యాక్సిడెంట్ లాంటివి ఏమీ ఉండవని ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. మనం సైకిల్ వాడటం వల్ల మనల్ని చూసి మన పిల్లలు కూడా ఆదే అనుసరిస్తారని అన్నారు. సైకిల్ డే సందర్భంగా వీలైనంతమందిని కలిసి సన్మానించాలని నిర్ణయించుకొని సోమవారం కొంతమంది సైకిల్ వాడకం దారులకు సంచులతో కండువాలతో సన్మానించామని తెలిపారు.







# జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం..

- నల్లమల్లలో కుండపోత వర్షం
- జలకళగా చంద్ర సాగర్ కాలువ పరవళ్ళు
- పంట పొలాల్లో నిమగ్నమైన రైతన్నలు..

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్‌జూన్ 3:**

వారం రోజుల నుండి ఎండ తీవ్రత, ఉక్క పూతతో ప్రజలు, రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. ఆదివారం అర్ధరాత్రి నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం కురవడం జరిగింది. అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ నల్లమల్ల అటవీ ప్రాంతంలో కుండపోత వర్షం కురవడం పట్ల ఒక్కసారిగా చంద్ర సాగర్ కాలువ వరద నీటితో పరవళ్ళు తొక్కింది. చంద్ర సాగర్ కాలువలో గత రెండు సంవత్సరాల నుండి నీటి చుక్క నేర్రలు వారింది. ఆదివారం కురిసిన భారీ వర్షానికి చంద్రసాగర్ కాలువ నీటి వరదతో చెరువులోకి పరవాళ్ళు తొక్కుకుంటూ చెరువులోకి వరద నీళు పోయాయి. చంద్ర సాగర్ కాలువ లో నీరు ప్రవాహం పెరగడం పట్ల చుట్టుపక్కల గ్రామస్తులు చూడడానికి బారులు తీశారు. జిల్లా, నియోజకవర్గంలో భారీ వర్షం పడడంతో రైతన్నలు తమ పంట పొలాల్లో పనులు చేసుకుంటూ నిమగ్నం అయ్యారు. మరికొన్నిచోట్ల విత్తనాలు నాటేందుకు రైతులు సిద్ధమైనారు. ఒక్కసారిగా వేడిగా ఉన్న వాతావరణం చల్ల పట్ల ఊపిరి అదేవిధంగా భారీ వర్షం పడడం పట్ల రైతన్నలు, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బెల్లం, పటిక తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

- 3500 కిలోల బెల్లం..
- 150 కిలోల పటిక పట్టివేత..
- అశోక్ లేలాండ్ వాహనం స్వాధీనం..



**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-మే 03:**

అక్రమంగా బెల్లం,పటిక తరలిస్తుండగా ఒక వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తొర్రూరు ఎక్సైజ్ ఎస్సై తిరుపతి తెలిపారు. ఎక్సైజ్ ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ ఆదేశాల మేరకు ఎఈఎస్ ప్రవీణ్ సారథ్యంలో సోమవారం ఉదయం 10.30 నిమిషాలకు మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం ఎలికట్టే సమీపంలో మునుకుంట్ల నరేష్ తండ్రి ఉప్పలయ్య గ్రామం కల్వాల మండలం కెసముద్రంకి చెందిన వ్యక్తి తన అశోక్ లేలాండ్ (%టూ08ఖజీ%0433) వాహనం లో 3500 కిలోల బెల్లం,150 కిలోల పటిక, 15 లీటర్ల నాటు సారాయి తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు అతన్ని పట్టుకొని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. అక్రమార్కున్ని విచా రించగా తాను నాట సారాయిని తయారు చేయడానికి బెల్లం,పటిక, సరాఫర చేస్తాడని తానే స్వయంగా ఒప్పుకున్నాడు. అదేవిధంగా అతని దగ్గర నుండి ఒక మొబైల్ ఫోన్, అశోక్ లేలాండ్ వాహనం స్వాధీనం చేశామని తెలిపారు. నిందు తుడు ఎవరెవరికి సరాఫర చేస్తాడో వారిని కూడా అదుపులోకి తీసుకుంటామని ఎస్సై తిరుపతి తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# వాటర్ ట్యాంక్‌లో మృతదేహం

- అదే నీళ్లను పది రోజులుగా తాగుతున్న జనం



**నల్గొండ, (నేటి ఫోకస్‌న్యూస్)-జూన్ 03:**

నాగార్జునసాగర్ ఉదంతం మరువకముందే నల్లగొండ లో మరో ఘోరం చోటు చేసుకుంది. నల్లగొండ మున్సిపాలిటీ లోని 28వార్డు, హనుమాన్ నగర్ కు చెందిన ఆవుల వంశీకృష్ణ యాదవ్ (26) గత నెల 24వ తేదీ నుండి కనిపించకుండా పోయాడు. అతని కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి వెతకడం ప్రారంభించారు. సోమవారం ఉదయం పట్టణం లో 12వ వార్డులో గల హిందూపూర్ వాటర్ ట్యాంకులో వంశీకృష్ణ యాదవ్ శవమై కనిపించాడు. అనుమానాప్పద స్థితిలో మృతదేహం లభించడం తో స్థానికంగా కలకలం రేపింది. వాటర్ ట్యాంకులో వాటర్ చెక్ చేయగా అందులో డెడ్ బాడీ ప్రత్యక్షమైంది. వెంటనే మున్సిపాలిటీ సిబ్బంది మృతదేహాన్ని వెలికి తీశారు. మున్సిపాలిటీ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల పది రోజులుగా అ వార్డు ప్రజలు ఆ నీటిని తాగే పరిస్థితి ఏర్పడింది.

# రాజకీయాలలో విష సంస్కృతి తెచ్చింది రేవంత్ రెడ్డే

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేకున్నా పోటీకి దిగి ఓడిపోయారు
- బహు పార్టీ విధానం ప్రజాస్వామ్యానికి స్ఫూర్తి
- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

రాజకీయాలలో విష సంస్కృతి తెచ్చింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డేనని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం బిఆర్ఎస్ భవన్ లో విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకి లేకపోయినా పోటీకి దిగి అభాసుపాలై ఓటమి చెందారని విమర్శించారు. నవీన్ రెడ్డి విజయం ప్రజాస్వామ్య వ్యవస్థకు స్ఫూర్తి అని అన్నారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహయం అని అంతమాత్రాన ప్రతిపక్ష పార్టీలను నిర్వీర్యం చేస్తామని బొంద పెడతామని రేవంత్ రెడ్డి కలలుగంటూ మాట్లాడుతున్నాడని తీవ్రంగా ఖండించారు. 25 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం 14 ఏళ్లు పోరాట పటిమ 10 ఏళ్లు అధికారంలో రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్ర భాగాన నిలిపిన ఘనత కేసిఆర్ కు దక్కిందని అలాంటి బిఆర్ఎస్ పార్టీని 100 మంది రేవంత్ రెడ్డిలు వచ్చినా ఏమి చేయలేరని అన్నారు. ఇకనైనా ముఖ్యమంత్రితోపాటు మంత్రులు ఎమ్మెల్యేలు అభివృద్ధిపై దృష్టి పెట్టి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. రాజకీయ హత్యలపై నిష్పక్షపాత విచారణ జరిపి మంత్రి జూపల్లి కృష్ణారావును మంత్రివర్గం నుండి తొలగించాలి కొల్లాపూర్ లో రాజకీయ హత్యలపై నిష్పక్షపాత విచారణ జరిపి మంత్రి జూపల్లి కృష్ణారావును మంత్రివర్గం నుంచి తప్పించాలని నాగర్ కర్నూల్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లా ప్రాంతాలు జూపల్లి కృష్ణారావు వల్ల కల్లోలిత ప్రాంతాలుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చిన్నంబావి మండలం లక్ష్మీ పల్లి లో బొడ్డు శ్రీధర్ రెడ్డి హత్య జరిగి 11 రోజులు గడుస్తున్న నేటికి హంతకులను గుర్తించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల కాలంలో రెండు హత్యలు ఒక హత్యాయత్నం మరిన్ని దాడులు పెరిగిపోయాయని బిఆర్ఎస్ పార్టీ నాయకులకు బెదిరింపులు ఎక్కువయ్యాయని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి పేగులు తీసి మెడల వేసుకుంటా ఇతర పార్టీ నాయకులను బొంద పెట్టు వంటి మాటలతో కాంగ్రెస్ నాయకులు రెచ్చిపోతున్నారని ఇలాంటి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. నవీన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేసిన పార్టీ ప్రజా ప్రతినిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ జెడ్పి వైస్ చైర్మన్ వామన్ గౌడ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ ఎంపీపీ కృష్ణ నాయక్ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి సౌమ్య నాయక్ మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మారెడ్డి పట్టణ అధ్యక్షులు పి. రమేష్ గౌడ్ మార్కెట్ డైరెక్టర్ విజయ్ కుమార్ జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ బాలిశ్వర్ రెడ్డి మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలను ప్రశ్నిస్తే ఐక్యవేదికను దెబ్బ తీయలేరు

- బెదిరింపు మెసేజ్‌లు, బురదజల్లే వ్యాఖ్యలకు బెదరం
- అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

అవినీతి, అక్రమాలను బయట పెడితే సహించని కొందరు అఖిలపక్ష ఐక్యవేదికకు బెదిరింపు మెసేజ్ లు, బురద జల్లే వ్యాఖ్యలకు అఖిలపక్ష ఐక్యవేదిక బెదరదని జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ యాదవ్ తీవ్రంగా హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో అవినీతి అక్రమాలపై ఎన్నో పోరాటాలు చేసినా వారి బెదిరింపులకు కూడా లొంగలేదని ప్రస్తుత ప్రభుత్వంలో కొన్ని కోతులు, నక్కలు కలిసి ఎమ్మెల్యేను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూన్ 10 తర్వాత అఖిలపక్ష ఐక్యవేదిక బలం మరింత పెరుగుతుందని ప్రజా గొంతుకను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజా సమస్యల పోరాటమే తమ లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. మునిసిపాలిటీ, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగాలు ఇప్పి ంచి మూడు నెలల వేతనాన్ని ముందే తీసుకున్న దళారులపై ఊరుకునేది లేదని వెంటనే అన్ని వివరాలు ప్రజల ముందు ఉంచుతామని హెచ్చరించారు.



## సోనియాను బ్రిటన్ రాణితో పోల్చడం తగదు

– డిసిసి అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**



కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బ్రిటన్ రాణితో పోల్చడం సరికాదని డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ ఆక్షేపించారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సోనియా గాంధీ చలవతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడి రెండు పర్యాయాలు అధికారం అనుభవించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి కళ్ళు నెత్తికెక్కాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దశాబ్ది వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ అగ్రనేత సోనియా గాంధీని ఆహ్వానిస్తే మంత్రి నిరంజన్ రెడ్డి స్వాతంత్రం ఇచ్చిన బ్రిటన్ రాణిని కూడా ఆహ్వానించాల్సి వస్తుందని వ్యంగ్యాస్త్రాలు చేయడం సరికాదని హితవు పలికారు.

## నూతన చిహ్నం పై ధర్మ సమాజ్ పార్టీ నాయకులు కలెక్టర్‌కి వినతి

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, బామిని రఘుపతి తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్–జూన్3:**

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని సోమవారం రోజున రాష్ట్ర ప్రభుత్వ నూతన చిహ్నం పై ధర్మ సమాజ్ పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం అందిచారు ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అన్నెల లక్ష్మణ్ మహారాజ్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ చిహ్నాన్ని మారుస్తూ ఆ స్థానంలో కొత్త చిహ్నం తీసుకురావాలిని ప్రకటించడన్ని గమనించం దీన్ని మేము స్వాగతిస్తున్నాము వివిధ పార్టీల నుcడి ప్రభుత్వం ప్రత్తిపాదనలు స్వికరిస్తుందని తెలుసుకున్నాం అందులో భాగంగానే ధర్మ సమాజ్ పార్టీ నుcడి కూడా రాష్ట్ర ప్రభుత్వనికి ఒక చిహ్నాన్ని ప్రతిపదిస్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మ్యాతారి మహేందర్ మహారాజ్ జిల్లా ఉపాధ్యక్షులు యాదగిరి కోహిర్ మండల్ అధ్యక్షులు పెద్దభవాని ధన్ రాజ్ మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## లింగమంతుల స్వామి ఆలయంలో ఘనంగా గంగమ్మ తల్లి పండుగ

**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)–మే 03**

పట్టణ కేంద్రానికి చెందిన యాదవులు తమ ఆరాధ్య దైవమైన గంగమ్మ తల్లి పండుగను గంగమ్మ తల్లి లింగమంతుల స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. అంతేకాకుండా ఈ పండుగకు యాదవ్ సోదరులు డప్పు వాయిద్యాలతో కాళ్లకు గజ్జలు కట్టి ఊరేగుతూ సందడి చేశారు. మహిళలు కూడ ఎంతో భక్తిశ్రద్ధలతో నూతన వస్త్రాలు ధరించి పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకొని గంగమ్మ తల్లి దేవతకు గుడి చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు. అనంతరం యాదవ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి బోనాలు యాటలు సమర్పించారు. గంగమ్మ తల్లి పండుగ సందర్భంగా ఆలయంలో ఒక లక్ష యాభై వెల రూపాయలతో తొర్రూరు పట్టణ ప్రముఖ రియాల్టర్ బొమ్మన బోయిన రాజేందర్ యాదవ్ గ్రానైట్ వేయించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. మహిళలు యాదవ కుల పెద్దలు బొమ్మన బోయిన రాజేందర్ యాదవ్ ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద గొల్ల బొమ్మన బోయిన వెంకన్న యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ కొలుపుల శంకర్, యాదవ కుల ప్రతినిధులు బసవ బోయిన రాజేష్ యాదవ్, ఏనుగంటి నరేష్, బొమ్మన బోయిన రాజు, బొమ్మన బోయిన సంపత్, బొమ్మన బోయిన ( బట్టల మేక) రాజు, సర్వే నాగరాజు, యాదవ పూజారి తండా రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## 5నుండి 7వరకు రావులపెంటలో లక్ష్మీ తిరుపతమ్మ-గోపయ్య జాతర

**నేటి ఫోకస్ న్యూస్ వేములపల్లి (జూన్ 3)**

నల్గొండ జిల్లా వేములపల్లి మండలం రావులపెంట గ్రామంలో ఈనెల 5వ తారీఖు నుండి 7వ తారీకు వరకు శ్రీలక్ష్మీ తిరుపతమ్మ–గోపయ్య జాతర కార్యక్రమాలు జరుగుతాయానీ ఆలయ కమిటీ సభ్యులు తెలియపరిచారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ 5వ తారీకు ఉదయం ఆరు గంటలకు సుప్రభాత సేవ మంగళ తోరణంలతో విగ్రహాలకు అభిషేకాలు. 6వ తారీకు ఉదయం 10 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవాచకం, మండప పూజలు, గణపతి హెూమాలు జరుగుతాయని. 7వ తారీకు శుక్రవారం రోజున ఉదయం బోనాలు, 11 గంటలకు అమ్మవారి కళ్యాణం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు ఈ జాతర మహెూత్సవానికి వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

